This Model Question Paper contains 8 pages. **09T**

# TELUGU

**(Second Language)**

**సమయం : 3 గం॥, 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

**విద్యార్థులకు సూచనలు :**

1) ప్రశ్న పత్రంలో **నాలుగు విభాగాలు** ఉంటాయి.

2) ప్రశ్న పత్రం చదువు కోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 3 గం॥ సమయం ఉంటుంది.

3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు **సమాధాన పత్రంలోనే** రాయాలి.

4) సమాధానాలు **స్పష్టంగా, గుండ్రముగా** రాయాలి.

---

## విభాగము – I

**ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి.** **12 × 1 = 12**

1) వృషభం పరమేశ్వరుడి వాహనం. (గీతగీసిన పదం యొక్క అర్థాన్ని ఇచ్చిన పదాలలో గుర్తించి వ్రాయండి.)

| | | |
|---|---|---|
| గేదె | ఆవు | ఎద్దు |

2) ఉమ రేపు వస్తుంది. (ఈ వాక్యం ఏ కాలానికి చెందిందో గుర్తించి వ్రాయండి.)

| | | |
|---|---|---|
| వర్తమానకాలం | భవిష్యత్‌కాలం | భూతకాలం |

3) నేను పాట పాడగలను. (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే వాక్యమో గుర్తించి వ్రాయండి.)

| | | |
|---|---|---|
| ప్రశ్నార్థక వాక్యం | నిషేధార్థక వాక్యం | సామర్థ్యార్థక వాక్యం |

4) చెట్టు ప్రగతికి మెట్టు. (గీతగీసిన పదానికి ఈ క్రింది వానిలో సరిపోయే పర్యాయ పదాన్ని గుర్తించి వ్రాయండి.)

| | | |
|---|---|---|
| తలపు | తనువు | తరువు |

5) విద్య లేనివాడు వింత పశువు. (గీతగీసిన పదానికి క్రింద ఇచ్చిన పదాలలో వికృతి పదం గుర్తించి వ్రాయండి.)

| | | |
|---|---|---|
| చదువు | విద్దె | గద్దె |

6) జానపదులు సంగీత ప్రియులు. (ఈ వాక్యంలో నామవాచక పదాన్ని గుర్తించి వ్రాయండి.)

7) వేగంగా భోజనం చేసింది. (ఈ వాక్యంలో లింగాన్ని మార్చి వ్రాయండి.)

8) నవోదయం పాఠం చదివావా? (ఈ వాక్యం ఏ పురుష బోధక వాక్యమో వ్రాయండి.)

9) ''నీటికి నిలయమైనది''. (అనే వ్యుత్పత్త్యర్థం గల పదం వ్రాయండి.)

10) సమయాన్ని మంచి పనుల ............ వినియోగించాలి. (ఖాళీలో సరైన విభక్తి ప్రత్యయం వ్రాయండి.)

11) ''ఆదర్శం'' (అనే పదం ఉపయోగించి సొంత వాక్యం వ్రాయండి.)

12) ''అతిశయోక్తి'' అలంకారమునకు – (ఒక ఉదాహరణ వ్రాయండి.)

## విభాగము – II

13) ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు వ్రాయండి. $4 \times 1 = 4$

మన పల్లెల్లో ఆట పాటలకు వీడరాని చుట్టరికమున్నది. ఇవి మనస్సుకు ఉల్లాసం కలిగించే వేడుకలు. యక్షగానాలు, తోలుబొమ్మలాటలతో పాటు భాగోతాలు మన పల్లెటూర్ల ప్రజలను రంజింప చేస్తున్నాయి. ఇవన్నీ తెలుగువారి కళాభిరుచికి మంచి నిదర్శనాలు.

**ప్రశ్నలు :**

అ) పై పేరా నందు ''చెడు'' అనే పదానికి వ్యతిరేక పదం గుర్తించండి.

ఆ) ''ఉల్లాసం'' అనే పదానికి గణవిభజన చేయండి.

ఇ) ''వేడుకలు'' అనే పదానికి ఏకవచన పదం వ్రాయండి.

ఈ) ''ఆటయును, పాటయును'' అనే విగ్రహ వాక్యానికి సమాస పదం గుర్తించి వ్రాయండి.

14) ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **4 × 1 = 4**

ధర్మరాజు వేదవేదాంగాలు చదివి, రాయసూయాది సత్క్రతువులు సాగించినవాడు. చతురంగ బల సమన్వితుడు అయినా శాంతంగా తమ రాజ్యం తమకు లభిస్తే యుద్ధం అవసరం లేదు అంటున్నాడు. తాత–తండ్రులు నేర్పిన క్షాత్ర ధర్మాన్ని పాలించటం కోసమే అది కోరుతున్నాడు. ఇంతకూ నువ్వు యుద్ధం, యుద్ధం అంటున్నావే! యుద్ధం క్షాత్ర ధర్మం కాదంటావా, శత్రువులకు భయపడి పారిపోవడం వీర ధర్మమా! అదేదో నువ్వు చెబితే వినాలని కుతూహల పడుతున్నాను. ప్రజలు ధర్మ మార్గం తప్పకుండా చూడవలసిన ప్రభువు తాను ముందుగా ధర్మవర్తనుడు కావాలి. ధర్మవ్రతులనే న్యాయాధిపతులుగా నియోగించాలి. క్రూరులను దండించాలి. కౌరవులు చెయ్యని పాపకార్యం లేదు.

**ప్రశ్నలు :**

అ) ధర్మరాజు ఏం కోరుకొంటున్నాడు?

ఆ) ప్రభువు ఎలా ఉండాలి?

ఇ) ధర్మవర్తనుడు అంటే అర్థం ఏమిటి?

ఈ) యుద్ధం క్షాత్ర ధర్మం అవుతుందా? ఎందుకు?

15) ఈ క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. **4 × 1 = 4**

ప్రపంచంలో ఆకలితో ఉన్న మనిషి ఎటువంటి పాపానికైనా ఒడిగడతారు. మానవుడు అన్నం కోసం ఎన్నో దారుణాలు చేస్తాడు. దయగల గుండె గలవారే ఆశకు దూరమవుతారు. ఆకలితో అలమటించే ప్రాణికి ఇంత అన్నం పెట్టడం కంటే ఏ దానమూ గొప్పది కాదు. అటువంటి అన్నదానం చేసిన వారు పుణ్యాత్ములు.

**ప్రశ్నలు :**

అ) మనిషి పాపానికి ఒడిగట్టడానికి ముఖ్య కారణం ఏమిటి?

ఎ) ఆకలి బి) అప్పు

సి) కోపం డి) కీర్తి

ఆ) ఎవరు ఆశ లేకుండా ఉంటారు?

ఎ) పగ ఉన్నవారు బి) దయగల గుండె గలవారు

సి) ఆకలిగా ఉన్నవారు డి) నిద్రలేని వారు

ఇ) అన్ని దానాల్లోకె ఏ దానం గొప్పది?

ఎ) వస్త్ర దానం బి) భూ దానం

సి) అన్న దానం డి) పుస్తక దానం

ఈ) ఎవరు పుణ్యాత్ములు?

ఎ) అన్నదానం చేసినవారు బి) పాపం చేసినవారు

సి) తప్పులు చేసినవారు డి) ఆటలు ఆడేవారు

**ఈ క్రింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 1 = 4**

**16)** పరహితము సేయునెవ్వఁడు

పరమహితుండగును భూతపంచకమునకున్

బరహితమె పరమ ధర్మము

పరహితునకు నెదురులేదు పర్వేందు ముఖీ!

**ప్రశ్నలు :**

అ) పరమ ధర్మముగా చెప్పబడిన అంశం ఏది?

ఆ) భూత పంచకము అనగా ఏమి?

ఇ) పరహితము అనగా అర్థమేమి?

ఈ) ధర్మము – ............... వికృతి పదం రాయండి.

**17)** ఈ క్రింది పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి. **4 × 1 = 4**

అల్పుడెపుడు పల్కు నాడంబరము గాను

సజ్జనుండు పల్కు చల్లగాను

కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా

విశ్వదాభిరామ వినురవేమ!

**ప్రశ్నలు :**

అ) సజ్జనుడు ఎలా మాట్లాడుతాడు?

ఎ) చల్లగా బి) గట్టిగా

సి) ఆడంబరంగా డి) డాంబికంగా

ఆ) అల్పుడు ఎలా మాట్లాడుతాడు?

ఎ) గూఢంగా బి) ఆడంబరంగా

సి) కలతగా డి) చల్లగా

ఇ) అల్లుడిని కవి దేనితో పోల్చాడు?

ఎ) కనకం బి) కాంతారం

సి) కంచు డి) కాననం

ఈ) ఈ పద్యంలోని మకుట పాదం ఏది?

ఎ) విశ్వదాభిరామ వినురవేమ! బి) అల్లుడెప్పుడు పల్కు

సి) కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా? డి) సజ్జనుండు పల్కు చల్లగాను

18) ఈ క్రింది ప్రకటన చదివి, అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

ప్రకటన

దరఖాస్తు చివరి తేది 30-01-2020

ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశానికి అడ్మిషన్లు జరుగుచున్నవి. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి పాఠశాలలో 80 మందికి ప్రవేశం కల్పిస్తారు.

ఇట్లు,

విద్యాశాఖ, ఆం॥ప్ర.

ప్రశ్నలు :

అ) పై ప్రకటన దేనికి సంబంధించినది?

ఆ) ప్రతి మోడల్ స్కూల్‌లో ఎన్ని అడ్మిషన్లు తీసుకుంటారు?

ఇ) ప్రకటన ఇచ్చినవారు ఎవరు?

ఈ) దరఖాస్తు చేసుకోవటానికి చివరి తేది ఎంత?

19) మీరు చూసిన వివాహ ఘట్టాన్ని వివరిస్తూ వ్రాయండి. 4

20) గురువుని ఆశ్రయించటం వల్ల ప్రయోజనం ఏమిటి? మీ మాటల్లో వ్రాయండి. 4

## విభాగము – III

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానం రాయండి.** $8 \times 2 = 16$

21) మీ దృష్టిలో మహాత్ములు అంటే ఎవరు?

22) నేటి వివాహ వేడుకల్లో ఎలాంటి మార్పులు వచ్చాయో వ్రాయండి.

23) రాయబారిగా వెళ్ళేవారికి ఉండాల్సిన లక్షణాలు ఏమి?

24) వరకట్నం విషయంలో తల్లిదండ్రులు ఎలా ఆలోచిస్తారు?

25) క్రయపత్రం అంటే ఏమిటి? ఏ సందర్భాల్లో దీన్ని ఉపయోగిస్తారు?

26) అక్కన్న మాదన్నల గురించి వ్రాయండి.

27) ఎమ్.ఎస్ సుబ్బలక్ష్మీ సంగీత సేవ గురించి వ్రాయండి.

28) బుద్ధుని అష్టాంగ మార్గాలను వ్రాయండి.

## విభాగము – IV

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం వ్రాయండి.** $1 \times 8 = 8$

29) ''నవోదయం'' అనే పాఠ్యాంశం ద్వారా నీవేమి గ్రహించావో వ్రాయండి.

**(లేదా)**

30) మీరు ఎవరిని ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారు ? ఎందుకు ? వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం వ్రాయండి.** **1 × 8 = 8**

**31)** ''పరవిక్రయం'' నాటకంలోని లింగరాజు స్వభావాన్ని వర్ణించండి.

**(లేదా)**

**32)** జానపద నృత్య సంగీతాల్లోని గొప్పదనాన్ని వివరించండి.

**ఈ క్రింది ఇచ్చిన పదాలతో ఒక నీతి కథను సొంతంగా రాయండి.** **1 × 8 = 8**

**33)** నది – చెట్లు – పావురం – చీమ – వేటగాడు – బాణం – నీతి.

**ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం రాయండి.** **1 × 8 = 8**

**34)** ఇతరుల మేలు కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయండి.

**(లేదా)**

**35)** మీ ప్రాంతంలోని డ్రైనేజీ వ్యవస్థను సరిచేయమని మున్సిపల్ కమీషనరు గార్కి లేఖ వ్రాయండి.

**ఈ క్రింది వ్యాసములలో ఏదైనా ఒకదానికి సవివరంగా సమాధానం వ్రాయండి.** **1 × 8 = 8**

**36)** ''ఒక రంగంలో రాణించలేని వాళ్ళు వేరే రంగంలో రాణించవచ్చు''. దీనిపై మీ అభిప్రాయాలతో ఒక వ్యాసం వ్రాయండి.

**(లేదా)**

**37)** నిత్య జీవితంలో సెల్‌ఫోన్ వాడకం వల్ల లాభ నష్టాలను వివరిస్తూ వ్యాసం వ్రాయండి.

## ప్రశ్నాపత్ర నిర్మాణం - ప్రశ్నల వారీ విశ్లేషణ

| క్ర.సం | ప్ర.సం. | ప్రశ్నల విశ్లేషణ | మార్కులు |
|---|---|---|---|
| 1 | 1-12 | భాషాంశాల నుండి 12 ఏక పద/ ఏకవాక్య సమాధాన ప్రశ్నలు ఇవ్వబడును. అర్థాలు, విభక్తి ప్రత్యయాలు, భాషాభాగాలు, లింగాలు, కాలాలు, పురుషలు, పర్యాయపదాలు, ప్రకృతి వికృతులు, సొంతవాక్యాలు, వాక్యాలు, వ్యుత్పత్తులు, అలంకారాలు | 12 |
| 2 | 13 | పేరాగ్రాఫ్ నుండి 4 ఏకపద/ఏకవాక్య వ్యాకణాంశ ప్రశ్నలు ఇవ్వబడును. (వ్యతిరేకపదాలు, నానార్థాలు, సమాసాలు, సంధులు, వచనాలు, కర్తరీ, కర్మణీ వాక్యాలు, చంధస్సు). | 4 |
| 3 | 14 | ఒక పరిచితగద్యం ఇచ్చి అందులో నుండి 4 అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును. | 4 |
| 4 | 15 | ఒక అపరిచిత గద్యం ఇచ్చి అందులో నుండి 4అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును. | 4 |
| 5 | 16 | ఒక పరిచితపద్యం ఇచ్చి అందులో నుండి 4 అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును. | 4 |
| 6 | 17 | ఒక అపరిచితపద్యం ఇచ్చి అందులో నుండి 4అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును. | 4 |
| 7 | 18 | ప్రకటన/సంభాషణ/కరపత్రం ఇచ్చి అందులో నుండి 4అతి లఘుప్రశ్నలు ఇవ్వబడును. | 4 |
| 8 | 19 | పద్యభాగం నుండి 6 వాక్యాలలో సమాధానం రాసేలా ఒక లఘుప్రశ్న ఇవ్వబడును. | 4 |
| 9 | 20 | పద్యభాగం నుండి 6 వాక్యాలలో సమాధానం రాసేలా ఒక లఘుప్రశ్న ఇవ్వబడును. | 4 |
| 10 | 21-22 | పద్యభాగం నుండి 4 వాక్యాలతో సమాధానం రాసేలా 2 అతిలఘుప్రశ్నలు ఇవ్వబడును | 4 |
| 11 | 23-25 | గద్యభాగం నుండి 4 వాక్యాలతో సమాధానం రాసేలా 3 అతిలఘుప్రశ్నలు ఇవ్వబడును | 6 |
| 12 | 26-28 | ఉపవాచకం నుండి 4 వాక్యాలతో సమాధానం రాసేలా 3 అతిలఘుప్రశ్నలు ఇవ్వబడును | 6 |
| 13 | 29/30 | పద్యభాగం నుండి 10 వాక్యాలలో సమాధానం రాసేలా 2 వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును. | 8 |
| 14 | 31/32 | గద్యభాగం నుండి 10 వాక్యాలలో సమాధానం రాసేలా 2 వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వబడును. | 8 |
| 15 | 33 | ఇచ్చిన ముఖ్యమైన పదాలతో ఒక నీతి కథను సొంతంగా రాసేలా సృజనాత్మక ప్రశ్న ఇవ్వబడును. | 8 |
| 16 | 34/35 | లేఖా రచనలో భాగంగా రెండు లేఖలు ఇవ్వబడును | 8 |
| 17 | 36/37 | వ్యాసరచనలో భాగంగా రెండు వ్యాసాలు ఇవ్వబడును | 8 |

Scanned with CamScanner

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర. సం | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1 | అవగాహన - ప్రతిస్పందన | 20 | 20% |
| 2 | వ్యక్తీకరణ | 40 | 40% |
| | సృజనాత్మకత | 24 | 24% |
| 3 | భాషాంశాలు | 16 | 16% |
| | మొత్తం | 100 | 100% |

## ప్రశ్నలరూప భారత్వ పట్టిక

| క్ర. సం | ప్రశ్నల రకము | ప్రశ్నల సంఖ్య | కేటాయించిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| 1 | వ్యాసరూప | 9(5) | $5 \times 8=40$ | 40% |
| 2 | లఘు సమాధాన | 8 | $8 \times 4=32$ | 32% |
| 3 | అతి లఘు | 8 | $8 \times 2=16$ | 16% |
| 4 | లక్ష్యాత్మక | 12 | $12 \times 1=12$ | 12% |
| | మొత్తం | 37 | 100 | 100% |

Scanned with CamScanner

## ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

| క్ర. సం | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1 | కఠినం | 25 | 25% |
| 2 | సాధారణం | 50 | 50% |
| 3 | సులభం | 25 | 25% |
| | మొత్తం | 100 | 100% |

## ప్రశ్నల వారీ సమయ విభజన

| క్ర. సం | ప్రశ్నసంఖ్య | ప్రశ్నలు స్వభావం | సమయం |
|---|---|---|---|
| 1 | 1–12 | లక్ష్యాత్మక ప్రశ్నలు | 15 ని॥ |
| 2 | 13–20 | లఘుప్రశ్నలు | 40 ని॥ |
| 3 | 21–28 | అతి లఘు ప్రశ్నలు | 35 ని॥ |
| 4 | 29–37 | వ్యాసరూప ప్రశ్నలు | 75 ని॥ |
| ప్రశ్నాపత్రం చదువుటకు కేటాయించిన సమయం | | | 15 ని॥ |
| మొత్తం సమయం | | | 3 గం॥ |

Scanned with CamScanner

## 10వ తరగతి - ద్వితీయ భాష తెలుగు
## నిర్దిష్ట ప్రశ్న పత్ర ప్రణాళిక

| క్ర.స | విద్యాప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | | | | వ్యక్తీకరణ - సృజనాత్మకత | | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| 1 | పద్యం | – | 1(4) | – | – | 1(8) | 1(4) | 2(2) | – | – | – | – | 1(8) | 2(4) | 2(2) | – |
| 2 | గద్యం | – | 1(4) | – | – | 1(8) | 1(4) | 3(2) | – | – | – | – | 1(8) | 2(4) | 3(2) | – |
| 3 | అపరిచిత పద్యం | – | 1(4) | – | – | – | – | – | – | – | – | – | – | 1(4) | – | – |
| 4 | అపరిచిత గద్యం | – | 1(4) | – | – | – | – | – | – | – | – | – | – | 1(4) | – | – |
| 5 | కరపత్రం/సంభాషణలు | – | 1(4) | – | – | – | – | – | – | – | – | – | – | 1(4) | – | – |
| 6 | ఉపవాచకం | – | – | – | – | – | – | 3(2) | – | – | – | – | – | – | 3(2) | – |
| 7 | నీతి కథ | – | – | – | – | 1(8) | – | – | – | – | – | – | 1(8) | – | – | – |
| 8 | లేఖారచన | – | – | – | – | 1(8) | – | – | – | – | – | – | 1(8) | – | – | – |
| 9 | వ్యాసములు | – | – | – | – | 1(8) | – | – | – | – | – | – | 1(8) | – | – | – |
| 10 | భాషాంశాలు | – | – | – | – | – | – | – | – | – | 1(4) | 12(1) | – | 1(4) | – | 12(1) |
| | **మొత్తం** | – | **20** | – | – | **40** | **08** | **16** | – | – | **04** | **12** | **40** | **32** | **16** | **12** |
| | | **20** | | | | **64** | | | | **16** | | | **100** | | | |